నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఖానాపూర్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కడెం మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్‌కు రూ.48వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం వల్ల ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పౌర విమానయాన శాఖ మంత్రికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయానికి భారత వైమానిక దళం ఆమోదం తెలపడం పట్ల ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వీలైనంత త్వరగా విమానాశ్రయం అభివృద్ధి చేసి పౌర విమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీంతోపాటు వాయుసేన శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్, పాల్వాయి హరీష్‌బాబు ఉన్నారు.



పల్లెలకు పైసల పరేషాన్..!

- నిధులు రాక పారిశుధ్య పనులకూ ఆటంకాలు
- పాలకవర్గాలు లేక 15వ ఆర్థిక సంఘం నిధులు దూరం
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు రాక ఇబ్బందులు
- ఆర్థికభారం భరించలేక పంచాయతీ కార్యదర్శుల అవస్థలు
- పల్లెల్లో రోజువారీ పనులకు ఆటంకాలు

పైసలు లేక పల్లెలన్నీ పరేషాన్ అవుతున్నాయి. ప్రతి చిన్న పనికి డబ్బులు అవసరం అవుతుండటంతో చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. కనీసం ట్రాక్టర్‌లో డీజిల్ పోయించేందుకు కూడా డబ్బుల్లేక చెత్త సేకరణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సుమారు ఏడాది కాలంగా నిధులు రాకపోవడంతో అభివృద్ధి పనులకు అవరోధం ఏర్పడుతోంది. గత్యంతరం లేని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు పెట్టి ఆయా పనులు చేయించాల్సి వస్తోంది. వీరికి కూడా బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా చితికిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికాలంగా పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోవడం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం సైతం వివిధ పనుల నిమిత్తం అందించాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీలు సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయి.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలంటారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. కానీ ప్రస్తుతం పల్లెలన్ని తీవ్ర నిధుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పంచాయతీలకు జనాభాను బట్టి నిధులు కేటాయిస్తుంటాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు వస్తుంటాయి. జనాభాను బట్టి రూ.80వేల నుంచి రూ.లక్ష వరకు ఈ నిధులు ఖాతాల్లో జమ అవుతుంటాయి. కానీ 2024 ఫిబ్రవరి 1వ తేదీతోనే పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిపోవడంతో అప్పటి నుంచి గ్రామాల్లో ఆయా పనులకు తీర్మాణాలు చేయడం నిలిచిపోయింది. దీంతో గత ఏడాది కాలంగా నిధులు రాలేకపోతున్నాయి. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం సైతం జనాభా ప్రకారం ఒక్కో పంచాయతీకి సుమారు రూ.40వేల వరకు నిధులు ఇచ్చేది. కానీ తీర్మాణాలు లేకపోవడంతో అటు కేంద్రప్రభుత్వం.. ఖజానాలో డబ్బులు లేకపోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం నిధులు విడుదల చేయడం లేదు. కేవలం పంచాయతీ కార్మికులకు వేతనాలకు సరిపడా డబ్బులు మాత్రమే ఇస్తుండటంతో మిగితా పనులు చేపట్టలేని పరిస్థితి కనిపిస్తోంది.

పారిశుద్ధ్య పనులకు ఆటంకం..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు నిధులు రాకపోవడంతో పారిశుధ్య పనులకు సైతం ఆటంకం ఏర్పడుతోంది. ట్రాక్టర్లలలో డీజిల్ పోయించలేకపోవడం.. వాటికి మరమ్మతులు చేయించలేకపోవడంతో పాటు నర్సరీలు పెంచడం, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ప్రకృతి వనాల నిర్వహణ తదితర పనులకు అవరోధం ఏర్పడుతోంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి వీటిని నిర్వహిస్తున్నారు. వారికి వచ్చే నెల జీతం రూ.30వేలల్లో పంచాయతీ ఖర్చులకే సుమారు రూ.15వేల వరకు వెచ్చిస్తున్నట్లు చెబుతున్నారు. చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉండటంతో ఆర్థికభారంతో అవస్థలు పడుతున్నారు. ఒక్కో పంచాయతీ కార్యదర్శికి రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉందని తెలుస్తోంది.

చిన్న జీపీలకు మరింత సమస్య..!

ప్రభుత్వం ఆయా పంచాయతీల జనాభాను బట్టి నిధులు కేటాయిస్తుంది. ఉమ్మడి జిల్లాలో 1509 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో సుమారు 500కు పైగా చిన్న పంచాయతీలే ఉన్నాయి. సుమారు వెయ్యి లోపు జనాభా కలిగిన గ్రామాలకు ఏడాదికి రూ.లక్ష వరకు నిధులు రాగా.. అంతకంటే అధికంగా జనాభా కలిగిన వారికి రూ.లక్షకు పైగా నిధులు వస్తుంటాయి. ముఖ్యంగా చాలా గ్రామాలు 500 జనాభా కంటే తక్కువగా ఉన్నాయి. ఇలాంటి వాటికి మరింత తక్కువ నిధులు వస్తుంటాయి. దీంతో అన్ని పంచాయతీల్లో ఒకేరకమైన పనులు చేపట్టాల్సి ఉండటం కారణంగా ఈ చిన్న పంచాయతీల్లో వచ్చిన అరకొర నిధులతో పనులు చేపట్టడం సమస్యగా మారుతోంది. దీంతో పల్లెలు పారిశుధ్యలోపంతో పాటు రోజువారీగా నిర్వహించాల్సిన అభివృద్ధి పనులకు దూరమయ్యాయి.



నిధులు విడుదల కాగానే అందజేస్తాం : శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి, ఆదిలాబాద్

పంచాయతీ కార్యదర్శులకు వేతనాలు, పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనం వస్తోంది. పాలకవర్గాలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. పారిశుధ్య పనులకు మాత్రం ప్రస్తుతం ఉన్న నిధులను వెచ్చిస్తున్నారు. ప్రభుత్వాల నుంచి నిధులు రాగానే పంచాయతీలకు కేటాయిస్తాం.

నీటి సంరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణా ఎంతో కీలకం : ఎమ్మెల్యే వినోద్



కాసిపేట : వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీలో వాటర్ షెడ్ యాత్రను వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రాధాన్యత, భూసారం పెంపొందించి, వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్‌షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సురక్షించాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్డీవో కిషన్, ఎంపీడీవో సత్యనారాయణసింగ్, తహసీల్దార్ భోజన్న, ఎంపీవో సఫ్దర్ అలీ, మేరుగు శంకర్, మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మైదం రమేష్, గోలేటి స్వామి పాల్గొన్నారు.

కోర్టులో చలివేంద్రం ప్రారంభం

ఆదిలాబాద్‌టౌన్ : వేసవిలో కోర్టుకు వచ్చే కక్షిదారుల కోసం చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావ్ అన్నారు. డీఎల్ఎస్ఏ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి దీన్ని ప్రారంభించారు. అనంతరం న్యాయవాదులకు నీరు అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వేసవిలో రాష్ట్రంలోనే ఆదిలాబాద్‌లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమయంలో కోర్టుకు వచ్చే కక్షిదారులు తాగునీటికి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి ప్రమీలజైన్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళికతో యూనివర్సిటీలో సీటు సాధించాలి



ఆదిలాబాద్‌టౌన్ : ప్రతి అభ్యర్థి పట్టుదల, క్రమశిక్షణ, మంచి ప్రణాళికతో కష్టపడి యూనివర్సిటీలో సీటు సాధించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పట్టణంలోని బిసి స్టడీ సర్కిల్‌లో ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎంసెట్ ఫౌండేషన్ కోర్సును గురువారం పరిశీలించారు. అలాగే బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం నుండి ఏర్పాటు చేసిన 30 ఇంటర్మీడియట్ నమూనా పరీక్షలను పరిశీలించారు. రోజు ఒక నమూనా పరీక్ష 30 రోజులపాటుగా రాయడం వల్ల ప్రతి అభ్యర్థికి మంచి అవగాహన కలిగి ఎంసెట్‌లో మంచి ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు అధికారి గణేష్ జాదవ్, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఫ్యాకల్టీ సిబ్బంది, ఎంసెట్ శిక్షణార్థులు పాల్గొన్నారు.

16వ రోజుకు సీసీఐ దీక్షలు



ఆదిలాబాద్‌టౌన్: సిమెంట్ పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం నాటికి ఈ దీక్షలు 16వ రోజుకు చేరుకోగా పలువురు నాయకులు కూర్చున్నారు. వీరికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, సీపీఐ(ఎం) నాయకులు లంక రాఘవులు, దాసరి రమేష్ పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. పార్లమెంట్ సమావేశాల్లో సీసీఐకి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో బుట్టి శివకుమార్, కస్తూరి పరమేశ్వర్, గట్ల నర్సిములు, సమ్మెట హన్మాండ్లు, దాసరి రవీందర్, హన్మాండ్ల ఈరన్న, తుమ్మ రాజు, ఆశన్న, గణేష్, జంగు, కాంగ్రెస్ నాయకులు దర్శనాల చంటి కూర్చున్నారు.

ఘనంగా మోడల్ స్కూల్ వార్షికోత్సవం



మందమర్రి : ప్రభుత్వ మోడల్ స్కూల్ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఈఓ దత్తుమూర్తి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, ఏఎస్ఓ ఏ రాజ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ పాఠశాల ప్రోగ్రెస్ రిపోర్ట్ వివరించారు. ఇంటర్మీడియట్, 10వ తరగతిలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల తోడ్పాటు, కౌన్సిలర్‌ల ప్రోత్సాహమే కారణమన్నారు. క్రీడలు, ఇతర రంగాలలో రాణించడంలో కోచ్‌లు, పిఈటిలను అభినందించారు. 2023-24లో ఎస్ఎస్‌సీ ఫలితాలలో ముగ్గురు 10/10 జిపిఏ, 38 మంది 9జిపిఏతో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 2024-25లో కూడా 60శాతానికి పైగా 9జిపిఏ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి దత్తుమూర్తి మాట్లాడుతూ లక్ష్యాన్ని పెట్టుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

ఎయిర్‌పోర్ట్‌కు అనుమతులు శుభపరిణామం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మాట్లాడుతున్న బాలూరి గోవర్ధన్‌రెడ్డి

ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్‌కు భారత వాయుసేన నుండి అనుమతులు రావడం శుభపరిణామమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. 1930లోనే ఇక్కడ నిజాం కాలంలో యుద్ధ విమానాలు ఇంధనం నింపుకోవడం కోసం దిగేవని తెలిపారు. 2009లో అప్పటి ఎంపీ జైరాంరమేష్ చొరవతో ఇక్కడ ఎయిర్‌పోర్ట్‌పై ఆశలు చిగురించాయని తెలిపారు. కాని కేసీఆర్ ప్రభుత్వంలో దీనికి ఒక్కడుగు కూడా ముందుకు పడలేదన్నారు. ఇక్కడ ఎయిర్ పోర్ట్ విషయంలో అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి జోగు రామన్న పట్టించుకోక ఆదిలాబాద్‌కు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. కాని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ తెస్తానని ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించి కేంద్ర విమానాయాన శాఖతో సంప్రదింపులు జరిపి అనుమతులు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సైతం ప్రభుత్వాలకు ఇదే విషయమై లేఖల ద్వారా విన్నవించినట్లు వివరించారు. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ సాధనలో ఒక ముందడుగుగా అభివర్ణించారు. ఇక్కడ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరిగితే వెనుక బడిన జిల్లాగా పేరున్న ఆదిలాబాద్ ప్రగతి రూపు రేఖలే మారుతాయన్నారు. వేల కోట్ల ప్రాజెక్టులు ఇక్కడకు వస్తాయన్నారు. తద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా ఎ ం ో గ తి సాధిస్తుందన్నారు. అన్ని రంగాలలో ఆదిలాబాద్ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



సీఎం, మంత్రి, శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

సీఎం, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్‌కు అనుమతులు రావడంతో తామంతా హర్షం వ్యక్తం చేస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించి మరీ సాధించారని తెలిపారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి, మంత్రి సీతక్క చొరవతో ఈ విషయంలో లేఖల ద్వారా ఇరు ప్రభుత్వాలకు వినతులు కూడా అందజేసినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, కంది శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, ఐఎన్‌టియూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్, జాఫర్ అహ్మద్ పాల్గొన్నారు.

5న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

ఏప్రిల్ 5న అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఏఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో మంచిర్యాలలోని చార్వాక ట్రస్ట్ భవన్ హాల్‌లో నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశానికి అన్ని కుల, ప్రజా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఏఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అంజయ్య కోరారు. గురువారం సిసిసి శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా, కొత్త గనులు ఏర్పాటు చేయాలని, ఆదివాసులపై దాడులు మానుకోవాలని, ఎన్‌కౌంటర్ పేరుతో ప్రజలను చంపడం అన్యాయమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బిజెపి దేశాన్ని పాలిస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా ఉంటూ ప్రభుత్వ రంగాలను ప్రయివేట్‌కు అప్పగిస్తోందని మండిపడ్డారు. మనువాద ఫాసిస్ట్ త్రయం దేశభక్తి, సనాతన ధర్మం, భారతీయ వాదం పేరిట క్రూరంగా ప్రవర్తిస్తున్నారని, ఆదివాసీ, మహిళా, మైనార్టీ, దళిత బహుజనులపై దాడికి దిగుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను ప్రయివేటీకరణ చేసే దిశగా మోడీ ప్రభుత్వం చూస్తోందని, దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి విమలక్క, ప్రొఫెసర్ కట్ట భగవంత్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. మేధావులు, ప్రజాస్వామ్యవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేకల పోషమల్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం, జిల్లా నాయకులు రాజ్‌కుమార్, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు లావణ్య, దుర్గయ్య, యాకయ్య పాల్గొన్నారు.

బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



నిర్మల్ : బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల వైద్య పరీక్షలు, గుర్తించిన అనారోగ్య సమస్యలు, అందిస్తున్న ప్రత్యేక పోషక ఆహార వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డులను రూపొందించి, ఎప్పటికప్పుడు వాటిలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం గుర్తించిన విద్యార్థులకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. వేసవి సెలవుల్లో పోషకాహారం లోపం ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులందరికీ అవగాహన కలిగేలా క్షేత్రస్థాయిలో విద్యార్థులను అవగాహనా కల్పించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లాలని, ప్రతి పాఠశాలలో సూచనలు, ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో డిఈఓ పి.రామారావు, డిఎంహెచ్ఓ డా.రాజేందర్, ఎల్‌డిఎం రామ్‌గోపాల్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



ఆదిలాబాద్‌టౌన్ : ఓపెన్ స్కూల్ సొసైటి ద్వారా జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె.శ్యామలదేవి అన్నారు. గురువారం ఆమె ఛాంబర్‌లో వివిధ పరీక్షల నిర్వహణకు సంబంధించిన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి పరీక్షకు 623 మంది, ఇంటర్మీడియట్ పరీక్షకు 465 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. వీరికి ఏప్రిల్ 20 నుండి 26 వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పదవ తరగతి మూడు, ఇంటర్మీడియట్ వారికి రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎలాంటి పుస్తకాలు, క్యాలుక్‌లేటర్లు, ఎలాక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లు పరీక్ష హాలులోకి అనుమతి ఉండదన్నారు. పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సీఎస్, డీఓ, ఇన్విజిలేటర్స్ కూడా పరీక్ష కేంద్రానికి సెల్‌ఫోన్లు తీసుకరాకూడదని సూచించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 26 నుండి మే3 వరకు ప్రభుత్వ జూనియర్ కళశాల (బాలికలు)లో ఉంటాయని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్.అశోక్, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, పోస్టల్, డీఎంహెచ్ఓ, డీఐఈఓ, ఆర్‌టిసి శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-మంచిర్యాల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను చదునుచేసే క్రమంలో అడ్డొచ్చిన యూనివర్సిటీ విద్యార్థులపై అక్రమ కేసులను నమోదు చేసినందుకు ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులూ మాట్లాడుతూ హెచ్‌సియు భూములను పెట్టుబడిదారులకు అప్పగించే ఆలోచనలను విరమించుకోవాలని, విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించి లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం దిగొచ్చే వరకూ దశలవారీగా పోరాటాలు చేస్తామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు దాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీగౌడ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, నాయకులు సుమంత్, అభిలాష్, అఖిల్, శ్రీనివాస్, రాజు, రాకేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలోని వేణునగర్ కాలనికీ చెందిన ఆర్ఫీ.లత కుటుంబ సభ్యులకు ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రూ.27వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.



తల్లి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కడెం

మండలంలోని లింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కుర్ర లచ్చవ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కుర్ర గంగాధర్ తల్లి కుర్ర లచవ్వ జ్ఞాపకార్థంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ శిబిరానికి సుమారు 40 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి రాజలింగు అన్నారు. గురువారం మావల మండలంలోని వాఘాపూర్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలోని 21సంవత్సరాల నుంచి 55సంవత్సరాల వరకు గల యువతీ, యువకులందరూ రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం ఈనెల 14వ తేదీ వరకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామంలోని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు త్వరలోనే మంజూరు చేస్తామని, వాఘాపూర్‌లో ప్రస్తుతం 91 నూతన రేషన్ కార్డుల మంజూరయ్యాయన్నారు. వారికి కూడా బియ్యం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు భూపెల్లి శ్రీధర్, మావల తహసీల్దార్ వేణుగోపాల్, గ్రామ కార్యదర్శి హేమలత, రేషన్ డీలర్ తొడసం శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోక్సో బాధితులకు భరోసా చెక్కులు అందజేత

● ఎస్పీ డా.జి.జానకి షర్మిల



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ డా.జి.జానకి షర్మిల

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

పోలీస్ అక్క ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో గతంలో పోక్సో కేసు బాధితులు, అత్యాచారానికి గురైన బాధితులకు మేమున్నామని భరోసా కల్పిస్తూ భరోసా నిధుల నుంచి అట్టి బాధిత మహిళలకు మొత్తం 9 అత్యాచార మహిళా బాధితులకు గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆర్థిక సాయం కోసం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, అత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, రాష్ట్ర పోలీసు ఉమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్ని అందిస్తూ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని అన్నారు. గతంలో చిన్న చిన్న మనస్పర్థలతో దూరంగా ఉంటున్న కుటుంబాలకు బరోసా సిబ్బందితో కౌన్సిలింగ్ ఇచ్చి సుమారు 50కి పైగా కుటుంబాలని కలపటం జరిగిందని తెలిపారు. జిల్లాలో మహిళల భద్రత కోసం వారి వెన్నంటే ఉంటూ షీటీమ్, బరోసా సిబ్బందితో మహిళల భద్రత కోసం నిరంతరం జిల్లా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కోర్టులో విచారణలో ఉన్న పోక్సో, అత్యాచార కేసులను నిరంతరం ఒక ప్రత్యేక పోలీస్ అధికారులతో ఎస్పీ సూచనలతో అపరాధులకు శిక్షలు పడేవరకు ప్రాసిక్యూషన్ అధికారుల సహాయంతో సాక్షులను ప్రవేశపెట్టి నేర నిరూపణ చేయటం జరుగుతుందని అన్నారు. దీని ఫలితంగా గత సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 9 కేసుల్లో నేర నిరూపణ అయ్యి దోషులకు శిక్షలు పడ్డాయని తెలియజేశారు. ఇటువంటి కేసుల పర్యవేక్షణ కోసం ఆదిలాబాద్ కోర్టులో జిల్లా నుంచి ఒక పర్యవేక్షణాధికారిని నియమించామని అన్నారు. దీని మూలంగా జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు చాలా తగ్గుముఖం పట్టాయని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీతో పాటు భరోసా ఇన్‌చార్జి మహిళా ఎస్సై పెర్సిస్, భరోసా సిబ్బంది జ్యోతి, శిరీష, స్వప్న, సుమలత పాల్గొన్నారు.

జై సంవిధాన్ నినాదాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి



నవతెలంగాణ-సారంగాపూర్

జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదం ప్రతి ఇంటింటికీ తీసుకువెళ్లాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భోల్లోజి నర్సయ్య, మార్కెట్ చైర్మెన్ అబ్దుల్ హది అన్నారు. గురువారం మండలంలోని తాండ్ర(జి), కంకేట, వైకుంఠపూర్ గ్రామాల్లో మహాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. రాజ్యాంగాన్ని అవమానిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామ్య పాలనను బీజేపీ కొనసాగిస్తుందన్నారు. మనకు అహింస, శాంతి, సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందామన్నారు. మానవ హక్కులను కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఇంటింటా కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ శంకర్‌రెడ్డి, నాయకులు మధుకర్, నారాయణరెడ్డి, నవీన్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, ముత్యం రెడ్డి, లింగారెడ్డి, నర్సయ్య, దయాకర్, స్వదేశ్, సూర్యం, సలీం, రాజేందర్, రమేష్, సురేందర్, సూర్యం, ప్రశాంత్, ముక్తార్, సుభాష్‌రెడ్డి, కరుణాకర్ పటేల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోంది



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతీ వ్యక్తిపై ఉందన్నారు. అందుకే ప్రజలను జాగృతం చేసేందుకు ప్రతీ గ్రామం, వార్డులో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు నాందేడపు చిన్ను, ఖానాపూర్ నియోజకవర్గ జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమ ఇన్‌ఛార్జీ రామ్ భూపాల్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్, నిర్మల్ కార్యక్రమ ఇన్‌ఛార్జ్ రాజుర సత్యం, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాజేశ్వర్, కౌన్సిలర్లు నల్లూరి పోశెట్టి, దర్శనం సాయన్న, నేరెళ్ల వేణు, ఎస్పీ రాజు, సాయిండ్ల శ్రీధర్, కత్తి నరేందర్, గంగోని బురాజ్, కొండ శ్రీనివాస్, గంగోని బురాజ్, వాజీద్‌ఖాన్, జునైద్ మెమన్, ఆరె చిరంజీవి పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో విద్యార్థులపై అక్రమ కేసులు ఖండిస్తున్నాం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

హెచ్‌సీయూలో విద్యార్థులపై లాఠీచార్జీ, అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ అన్నారు. గురువారం చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా అరెస్ట్ చేసి, తానూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ మేడపట్ల నితిన్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని అమ్మేందుకు సిద్ధమైందని, విద్యార్థులు నిరసన ధర్నాలు చేస్తే విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, నాయకులను అరెస్టు చేయడం, విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ తీరుని మార్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై ఎన్ని ఒత్తిడిలు తెచ్చినా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. అక్రమ అరెస్టు ఉద్యమాన్ని ఆపలేరన్నారు. విద్యార్థి సంఘ నాయకులపై కేసులను వెంటనే ఎత్తి వేయాలన్నారు.

● ఎస్ఎఫ్ఐ నాయకులు



అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రతి కుటుంబానికి పని కల్పించాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని డీఆర్డీఓ రాథోడ్ రవీందర్ అన్నారు. ఆయన గురువారం మండలంలో ఇంకర్‌గూడ గ్రామంలో ఉపాధి పనులు పరిశీలించారు. పనులు జరుగుతున్న చోట తాగునీరు, నీడను ఏర్పాటు చేయాలన్నారు. పని ప్రదేశంలోనే మాస్టర్ రోల్‌ను తీసుకొని రావాలని సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో జట్టుగా పనులు కల్పించాలన్నారు. వ్యవసాయ రైతులకు ఉపయోగపడే పనులకు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఏపీఓ జాదవ్ శ్రీనివాస్, టీఏ పృథ్వీరాజ్ ఉన్నారు.

ఛలో జోడేఘాట్ కరపత్రాల విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న తుడుందెబ్బ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో కుమురంభీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కుమురం భీమ్ యుద్ధ భూమి, జోడేఘాట్‌లో నిర్వహించడం జరుగుతుందని తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కుమురంభీం కాలనీలో ఈ రాష్ట్ర మహా సభలకు సంబంధించిన చలో జోడేఘాట్ కరపత్రాలను నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని, అన్నీ జిల్లాల మండల కమిటీలు, డివిజన్ కమిటీ, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరు కావాలన్నారు. ఆదివాసుల అస్తిత్వంపై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలన్నారు. ఆదివాసుల, మనుగడను కోల్పోతున్న, ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగంలోని ఆదివాసీ హక్కులు, చట్టాలను, జీఓలు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో ఆదివాసుల భవిష్యత్ తీవ్ర నిరాశకు గురైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలియజేశారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదన్నారు. రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసులను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలాం వరుణ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, మండలాధ్యక్షులు వెడ్మ ముకుండ్, జుగాదిరావు, భీంరావు, గోవిందరావు, చందు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులు తీరు మార్చుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులను కించపరిచే విధంగా ట్రాఫిక్ పోలీసులు వ్యవహరిస్తున్నారని, తీరు మార్చుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ అన్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ గురువారం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టూటౌన్ సీఐ కరుణాకర్‌రావ్ అక్కడి చేరుకోని వారిని సముదాయించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద్ మాట్లాడుతూ ఇచ్చోడ మండలానికి చెందిన రైతు మాధవ్ తన తల్లిని రిమ్స్‌లో అడ్మిట్ చేశారన్నారు. మందుల కోసం వెళ్తున్న సమయంలో కలెక్టర్ చౌరస్తా వద్ద ఆపారని, అయితే తన వాహనంపై ఫైన్స్ ఉన్న కట్టేస్తానని చెప్పిన ట్రాఫిక్ పోలీసులు వినిపించుకోలేదన్నారు. రైతు తరపున మాట్లాడాటానికి వచ్చిన తనతో కూడా దురుసుగా వ్యవహరించారన్నారు. పోలీసులు మాట్లాడే తీరును మార్చుకోవాలన్నారు. చలాన్లపై ఉన్న శ్రద్ధ అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్, శివాజీచౌక్‌లోని ట్రాఫిక్ సమస్యను తీర్చడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.

ఆడే గజేందర్‌ను కలిసిన మున్నూరుకాపు సంఘ సభ్యులు



నవతెలంగాణ-నేరడిగొండ

కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్‌ను గురువారం మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఇచ్చోడ మండల ఉపాధ్యక్షులు గోపుల శివ కుమార్ ఆధ్వ ర్యంలో కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం కమిటీ కలిశారు. సంఘం భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే ఎస్‌డీఎఫ్ నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, ఈ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి తానే ముందుండి భూమిపూజ చేస్తానన్నారు. అదే రోజు హైమాస్ లైట్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. గ్రామ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులను కూడా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాండ్లి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవీందర్, కోశాధికారి నరాల రాజేశ్వర్, సలహా సభ్యులు గోపుల సత్యనారాయణ, కాండ్లి గణేశ్, కాగితపు నారాయణ, బలుగురి చిన్న గంగయ్య, నరాల శిరీష్, బలుగురి పెద్ద గంగయ్య, సిద్దిరి దత్తు, కాగితపు నారాయణ పాల్గొన్నారు.

ప్రజావాణిలో యాభై ఏండ్ల సమస్య పరిష్కారం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రతి నెలకొసారి నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు వెల్లువెత్తాయి. గురువారం మండలంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి డీఆర్డీఓ రాథోడ్ రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. పిట్టబొంగరం గ్రామానికి చెందిన రైతు వెట్టి ఆనంద్‌రావ్ భూసమస్యను, రెవిన్యూ అధికారులు పరిష్కరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అధికంగా భూ సమస్యలు, గ్యాస్ సిలెండర్‌పై సబ్సిడీ రావడంలేదని, గృహజ్యోతిలో జీరో బిల్లు రావడం లేదన్నారు. మరికొందరు పింఛను కోసం దరఖాస్తులు చేసినా రావడం లేదని అధికారులకు మొరపెట్టుకున్నారు. పిట్టబొంగరం గ్రామానికి చెందిన వెట్టి ఆనంద్‌రావ్ కాస్తులో ఉండగా రెండెకరాల భూమి హీరామన్ అనే రైతు పేరు మీద అప్పటి రెవిన్యూ వీఆర్వో తప్పుడు పట్టా చేశాడని పేర్కొన్నారు. గత 50 సంవత్సరాలుగా భూసమస్య పై రైతు వెట్టి ఆనంద్‌రావ్ వివిధ కార్యాలయాల చుట్టూ తిరిగారు. ప్రజావాణిలో దరఖాస్తు చేయడంతో మండల తహసీల్దార్ మెంగు ప్రవీణ్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించి వెట్టి ఆనంద్ రావ్ పేరిట 2.0 ఎకరాల పట్టా చేశారు. దీనికి సంబంధించిన పట్టాను రైతుకు అందించారు. దీంతో ఆయన రెవిన్యూ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ ప్రజావాణికి కొందరు అధికారులు హాజరు కాక పోవడంతో డీఆర్డీఓ రవీందర్ రాథోడ్ గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసును జారీ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవన్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ప్రేమ్‌దాస్, ఏఈలు భాను కుమార్, రోహిదాస్, పంచాయతీ కార్యదర్శులు విజయ్ కుమార్, ముండే రమేష్ పాల్గొన్నారు.

● డీఆర్డీఓ రవీందర్ రాథోడ్



రైతుకు పట్టాను అందజేస్తున్న డీఆర్డీఓ రాథోడ్ రవీందర్

ఎయిర్‌పోర్ట్‌కు కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన ఎయిర్ పోర్ట్‌కు ఎన్ఓసీ వచ్చేలా ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ అన్నారు. గురువారం వినాయక్ చౌక్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మోడీ, ఎంపీ, ఎమ్మెల్యేలకు అనుకూల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏండ్ల నుంచి ఎయిర్ పోర్ట్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు నిత్యం దీనిపై కేంద్ర మంత్రులను కలిసి ఇక్కడి సమస్యలను తెలియజేయడంతో ఎయిర్ పోర్టుకు ఎన్ఓసీ వచ్చిందన్నారు. త్వరలోనే పనులు కూడా ప్రారంభవుతాయన్నారు. ఎయిర్‌పోర్టు వస్తే పరిశ్రమలు స్థాపనకు ఎంతో అవకాశాలుంటాయన్నారు. యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఎయిర్‌పోర్టుకు ఎన్ఓసీ వచ్చేలా కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేదవ్యాస్, మహేందర్, ఆకుల ప్రవీణ్, స్వప్న, జోగు రవి, అస్తక్ సుభాష్, విజయ్ బోయర్ ఉన్నారు.

గణితం, జంతుశాస్త్రం ఆధ్వర్యంలో ఉపన్యాసం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో గణితం, జంతుశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో విస్తరణ ఉపన్యాసాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకులు కాంబ్లే సునీల్ కుమార్ పాల్గొని గణితంలో డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ అంశంపై, జంతుశాస్త్రంలో రామకృష్ణ ఇన్ వర్టిబ్రేట్స్ అంశంపై ప్రసంగించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సంగీత, చక్రవర్తి, కెప్టెన్ జగ్‌రామ్ అంతర్వేది, డా.అరుణ్ కుమార్, శ్రావణి, జ్ఞానేశ్వర్, రాజ్ కుమార్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

పంచశీల బీఎడ్ కాలేజ్‌లో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ రామారావు ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటూ, అభ్యసనా ఫలితాలను సాధించుకుంటూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



పాటగూడ సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-కెరమెరి



మండలంలోని బాబేఝరి జీపీ పరిధిలోని పాటగూడ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను తీసుకెళ్లారు. 40 కుటుంబాలు 172 మంది జనాభా ఉన్న గ్రామంలో ప్రాథమిక పాఠశాల కూడా లేదని తెలిపారు. ఏడాది నుంచి ఐదేళ్ల వయస్సు వరకు 16 మంది ఉన్న అంగన్వాడీ సెంటర్ లేదని పేర్కొన్నారు. అంతర్గత సిసి రోడ్లు లేవని, వేసవి దృష్ట్యా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చాలని కలెక్టర్‌కు విన్నవించారు. ప్రభుత్వానికి నివేదికలు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

బైండోవర్ ఉల్లంఘన..రూ.2 లక్షల జరిమానా

నవతెలంగాణ-కాగజ్‌నగర్



గతంలో బెల్లం, దేశీదారు రవాణా చేస్తూ పట్టుబడి బైండోవర్ అయిన ఇద్దరు వ్యక్తులు మళ్లీ అవే నేరాలకు పాల్పడుతూ పట్టుబడగా తహసీల్దార్ వారికి జరిమానా విధించారు. ఎక్సైజ్ సీఐ రవి వివరాల ప్రకారం పట్టణానికి చెందిన యెనాం రాజు దేశీదారు అమ్ముతూ, మండలంలోని ఈజ్‌గాం గ్రామానికి చెందిన సాయిరి రమేష్ బెల్లం రవాణా చేస్తూ గతంలో పట్టుబడ్డారు. వీరిపై అప్పట్లోనే ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. వీరిద్దరూ మళ్లీ అవే నేరాలకు పాల్పడుతూ గురువారం పట్టుబడగా తహసీల్దార్ కిరణ్ చెరో లక్ష చొప్పున ఇద్దరికీ రూ. 2 లక్షల జరిమానా విధించినట్లు సీఐ రవి తెలిపారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-కెరమెరి



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్‌యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీడీ అంజద్ పాషా చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన నాటి నుంచి రాజీవ్ యువ వికాస్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు దరఖాస్తు పత్రాలను ఎంపీడీవోకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుల గడువును ఈనెల14 తేదీ వరకు పొడిగించిందని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సకాలంలో ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్నకుమారి, కార్యదర్శి గణేష్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్‌తో పాటు దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 14లోపు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఇందులో సిబ్బంది బాలేశ్వర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

నవతెలంగాణ-కెరమెరి



ఉపాధి హామీ పనుల పై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో అంజద్ పాషా పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ప్రతి ఉపాధి కూలీకి 100 రోజుల పని కల్పించాలన్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల పెంపకంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలోనే అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయానిక వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా జత చేయాలన్నారు. హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఇలాంటి సందేహాలున్నా నివత్తి చేసుకోవాలన్నారు. ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, ఈసీ అఖ్యానాయక్, పంచాయతీలో కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త తొలగించరా..?



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మున్సిపాలిటీ పరిధిలోని సందీప్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీని ఆనుకోని పేరుకుపోయిన చెత్తను గత కొంతకాలంగా మున్సిపాలిటీ సిబ్బంది తొలగించకపోవడంతో పేరుకుపోయి దుర్గంధాన్ని వెదజల్లుతోంది. తొలగించడంలో నిర్లక్ష్యం చేయడంపై కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కూడా రోడ్డుపైనే చెత్త వేయడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. అధికారులు స్పందించి చెత్తను తొలగించడంతోపాటు, చెత్తవేయడానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బౌద్ధ మతం గురు భాంతే భరద్వాజ్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ అన్నారు. గురువారం భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. హైందవ రాజ్య స్థాపన కోసం మరాఠ సామ్రాజ్యం విస్తరించారని, అందరికీ సమాన హక్కులు కల్పించారని కొనియాడారు. ఇందులో అరె సంఘం జిల్లా అధ్యక్షుడు బుట్పల్లి జైరాం, ఆయా సంఘాల నాయకులు జైరాం, దుర్గం హందరాజ్, విలాస్, రాజేంద్రప్రసాద్, శ్యామ్‌రావు దిండుజి, దుర్గె, విఠల్, రోషన్, విజయ్, హీర్షన్, మనోజ్, అరుణ్, రమేష్, రాజేశ్వర్, కమలబాయి, ఇంద్రభాయి, గంగుబాయి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకే సమ్మర్ యాక్షన్ ప్లాన్



నవతెలంగాణ-తిర్యాణీ

మండలంలోని ప్రజలందరికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసమే సమ్మర్ యాక్షన్ ప్లాన్ కొనసాగిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చింతపల్లి గ్రామంలో విద్యుత్ నియంత్రికను ఏర్పాటుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని అవసరమయ్యే విద్యుత్ ప్రజలకు అందాలనే ఉద్దేశ్యంతో తమ సిబ్బందితో కలిసి సమ్మర్ ప్లాన్ కొనసాగిస్తునట్లు పేర్కొన్నారు. మండలంలో అవసరమైన చోట విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ ఇంజనీర్ సౌమ్య, విద్యుత్ కాంట్రాక్టర్ సత్యనారాయణ, లైన్‌మెన్ నిరంజన్, కృష్ణ, సిబ్బంది రతీష్, రాజు, బాదిరావు పాల్గొన్నారు.

ఉపాధి పని కల్పించకుంటే ఉద్యమమే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమకు ఉపాధి పని కల్పించకుంటే రానున్న రోజుల్లో ఉద్యమం చేస్తామని మున్సిపాలిటీ పరిధిలోని ఉపాధి కూలీల సంఘం నాయకులు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని బజార్‌వాడలో గల మార్కెట్ యార్డ్‌లో ఆసిఫాబాద్, గొడవెల్లి, జనకాపూర్, రాజంపేట, తారకరామనగర్‌కు చెందిన కూలీలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా మారడంతో ఉపాధి పని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ జాబ్ కార్డులను రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో విలీనం చేసి ఉపాధి పని కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులపై ఒత్తిడి తీసుకురావడంలో భాగంగా (నేడు) శుక్రవారం రాస్తారోకో, మరుసటి రోజు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అప్పటికి అధికారుల స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



నిరసన తెలుపుతున్న ఉపాధి కూలీలు

సంఘం అధ్యక్షురాలు గరిగెల పద్మ ప్రధాన కార్యదర్శి కొడురుపాక పావని, ఉపాధ్యక్షురాలు బొమ్మకంటి స్వరూప, కోశాధికారి బోయిరే మంజుల, సహాయ కార్యదర్శి బామనే సుగుణ, కూలీలు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు పాటుపడదాం

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఆసిఫాబాద్ : నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాల సాధన దిశగా అందరం కలిసికట్టుగా పాటుపడదామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి సజీవన్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, యాదవ సంఘం జిల్లా నాయకుడు మాజీ ఎంపీపీ మల్లికార్జున్‌తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరికి గురవుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విముక్తికై పోరాడారని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, బీసీ రైతు సంఘం అధ్యక్షుడు మారుతి పటేల్, బీజేపీ మండల అధ్యక్షుడు పెంటయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రహ్లాద్, మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోసే శంకర్, నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూరు : బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఇందులో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఎర్రయ్య, మాజీ మండల అధ్యక్షుడు కొమ్మెర బాలకృష్ణ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మేస్రం రాజారాం, మాజీ సర్పంచ్ గూడ రాకేష్, మెరుగు గంగ, శ్రీనివాస్, కిషన్ గోపాల్, డోకే మహేష్, శ్రావణ్ గౌడ్, చిప్పకుర్తి వెంకటి, పేదం తులసిరాం, సామల తిరుపతి పాల్గొన్నారు.



బెజ్జూరులో..

13న ఎస్పీఎం కార్మికులతో సమావేశం

- ఎస్పీఎం ఎంప్లాయిస్ యూనియన్ వెల్లడి
- డీసీఎల్‌కు రికార్డులు అందజేత



ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు కార్మిక నాయకులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో ఎస్పీఎం కార్మికులతో ఈ నెల 13న సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్పీఎం ఎంప్లాయిస్ యూనియన్ (ఇ-966) ప్రధాన కార్యదర్శి రాగులయ్య, ఉపాధ్యక్షుడు అంబాల ఓదేలు తెలిపారు. గురువారం యూనియన్‌కు సంబంధించిన రికార్డులను ఆదిలాబాద్‌కు వెళ్లి డెప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లులో ఎట్టకేలకు గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు. గుర్తింపు సంఘం లేకపోవడంతో యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, గతంలో పోరాడి సాధించుకున్న హక్కులను యాజమాన్యం కాలరాస్తోందని అన్నారు. తమ యూనియన్ అధ్యక్షుడిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బరిలో ఉంటారని, కార్మికులు గుర్తించి ఈ ఎన్నికలలో తమ యూనియన్‌ను గెలిపించాలని కోరారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెండుగురె శ్యాంరావు, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, మొయిన్, గోగర్ల కన్నయ్య పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎలుకపల్లి, ఎల్లూరు, పోతపల్లి గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని ఎమ్మెల్సీ దండ విట్టల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేదలు సైతం సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో అల్బర్ట్, ఎంఈఓ రమేష్ బాబు, మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు సముద్రాల రాజన్న, రాచకొండ కృష్ణ, సుంకరి చందు, బాపూజీ, రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తిర్యాణీ : మండలంలోని రొంపెల్లి గ్రామ పంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ ప్రారంభించారు. అదేవిధంగా పైలట్ ప్రాజెక్టు కింద ఎన్నుకోబడిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరగా బేస్‌మెంట్ పూర్తిచేయాలని సూచించారు. ఏదైనా ఆర్థిక సమస్యలు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి ఎన్‌క్యూసీ ద్వారా మంజూరైన పనులను ఈనెల 15వలోపు పూర్తిచేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని పీహెచ్‌సీ సందర్శించి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి పీహెచ్‌సీగా మార్చడానికి డీఎంహెచ్‌ఓతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. అలాగే గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేస్తున్న కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను పరిశీలించి పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఏపీఓ, ఈజీయస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

వాంకిడి : జిల్లాలోని అర్హత గల ప్రతి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం మండలంలోని ఘాట్ జనగాం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్డుదారులు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలలో రేషన్ కార్డుల కొరకు, కార్డులలో పేర్లు మార్పులు, చేర్పుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని ఆందోళన చెందవద్దన్నారు. జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పీపీటీ ప్రతిభ పరీక్ష సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రతిభ పరీక్షను జిల్లాలో 4, 5, 6 తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో గత కొన్నేళ్లుగా ఐదో తరగతి నుంచి డిగ్రీ వరకు పేద విద్యార్థులకు ఉచితంగా విద్య బోధన చేస్తున్న పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ రానున్న విద్యా సంవత్సరానికి 5, 6, 7 తరగతిలో చేర్చుకోవడానికి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ చేపడుతోందన్నారు. ఇందు కోసం ఈనెల 24న ఉదయం 9:30కు జిల్లా కేంద్రంలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, గణితం నుంచి 20 ప్రశ్నల చొప్పున మొత్తం 80 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయన్నారు. ప్రస్తుతం నాలుగు, ఐదు, ఆరు తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 18 లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్: 9493257868, కాంపెల్లి ఉషన్న జిల్లా ప్రధాన కార్యదర్శి 9110348184, జిల్లా ఉపాధ్యక్షులు ఇందురావు 8074258665లను సంప్రదించాలన్నారు. జిల్లా కోశాధికారి రమేష్, జిల్లా కార్యదర్శి హేమంత్ షిండే, జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, సీమ, శిరీష పాల్గొన్నారు.

నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



తెలంగాణ ఉద్యమ ప్రచారంలో పాలు పంచుకొని ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న కళాకారులకు న్యాయం చేయాలని, నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగ కళాకారుల అధ్యక్షురాలు సంధ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కళాకారులు ఎంతో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. అటువంటి కళాకారులు నేడు నిరుద్యోగులుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారికి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సాంస్కృతిక సారథిలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రస్తావించడం సంతోషకరమన్నారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఇందులో నాయకులు డోంగ్రి సంతోష్, మేడి కార్తీక్, సమ్మక్క, రణధీర్ ఆర్యన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-తిర్యాణీ



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం ఆయన మండలంలో పర్యటించారు. అనంతరం మండలంలోని రోంపెల్లి గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జేఈ బక్రుద్దీన్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లేష్, డాక్టర్ పల్లవి, వైద్యసిబ్బంది మార్క శంకర్‌గౌడ్, నైతం శ్రీనివాస్, సాజిత, భాను పాల్గొన్నారు.

క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయి

నవతెలంగాణ-రెబ్బెన

క్రీడలు ఒత్తిడిని తగ్గించి మానసికంగా దృఢంగా ఉండేందుకు దోహదపడతాయని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం రెబ్బెన మండలం గోలేటిలోని భీమన్న మైదానంలో 36వ వేణుగోపాల్ మెమోరియల్ ఇన్విటేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి క్రీడలపై మక్కువతో గోలేటికి రావడం అభినందనీయమన్నారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో భాగంగా క్రీడాకారులకు వసతితో పాటు భోజన సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. విజేత జట్టుకు ట్రోఫీతో పాటు రూ.30వేల నగదు, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.20 వేల నగదు బహుమతిగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో బ్రాంచి కార్యదర్శి తిరుపతి, ఉజ్వల్ కుమార్ బెహరా, కార్యదర్శి వీరన్న, సివిల్ మదీనాబాష, సీనియర్ పర్సనల్ శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మట్కా ఆడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మట్కాపై నిఘా పెంచామని, మట్కా ఆడుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక ద్వారకానగర్‌కు చెందిన కత్తెరపాక కిరణ్ అలియాస్ దత్తు మట్కా ఆడుతూ పట్టుబడగా అతన్ని గురువారం స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భవిష్యత్తులో మట్కా ఆడకుండా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా మట్కా ఆడినా, ఇతర నేరపూరిత కార్యకలాపాలు జరిగినా వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

బాధితునికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మండలంలోని గుండి గ్రామానికి చెందిన నాగోసె రమేష్ కుమారుడికి రూ.18 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ నిధులు పెండింగ్‌లో లేకుండా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏపీవోకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏపీఓగా పనిచేసి బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్‌ను ఏపీవో బాధ్యతలు స్వీకరిస్తున్న బుచ్చన్నను ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఇందులో సింగిల్ విండో చైర్మెన్ అలిబిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జాబరి రవీందర్, నాయకులు లక్ష్మణ్, సర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్, గాంధీ ఆశయాల సాధనే లక్ష్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీఆర్ అంబేద్కర్ మహాత్మాగాంధీ ఆశయాల సాధనే లక్ష్యం కాంగ్రెస్ కృషి చేస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ అన్నారు. మండలంలోని అడ, సాలెగూడా గ్రామాలలో మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్‌తో కలిసి గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంతో పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ అలాంటి రాజ్యాంగాన్ని మార్చే పనిలో పడిందని ఆరోపించారు. ఇందులో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాం నాయక్, దీపక్, బాధవత్ శివప్రసాద్, దుర్గం మనోహర్, బండు, కిరణ్, రాము పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన బంజరుదొడ్డి భూమి స్వాధీనం

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోగల సర్వే నెంబర్ 79లో ఆక్రమణకు గురైన బంజరు దొడ్డి స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామ పంచాయితీ వారు పూర్వం నుంచి బంజెరు దొడ్డికి వినియోగిస్తున్నారు. గత 4 సంవత్సరాల నుంచి వినియోగంలో లేనందున స్థలాన్ని పెరుగు గంగయ్య ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారు. గ్రామపంచాయతీ అధికారుల ఫిర్యాదు మేరకు గురువారం ఆర్ఐ ఏజాజుద్దీన్ మోకాపై కొలుతలు వేయించి, రికార్డలను పరిశీలించి బంజెరు దొడ్డి స్థలంగా నిర్ధారించారు. స్థలాన్ని ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని తదుపరి చర్య కోసం తహసీల్దార్‌కు నివేదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అనిల్, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

ఆదివాసులపై అటవీ అధికారుల దౌర్జన్యం

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని గోండ్లగూడలో ఆదివాసీ గిరిజనుల భూములపై అటవీ అధికారులు దౌర్జన్యం చేసి నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల నాయకులు జ్ఞానేశ్ అన్నారు. 30ఏండ్లుగా సాగు చేసుకొని జీవిస్తున్నా, గిరిజనులపై అటవీ అధికారులు దౌర్జన్యాలు చేస్తూ భూములను లాక్కోవాలని చూస్తున్నారన్నారు. వారి భూముల్లో కందకాలు తవ్వించడం సరికాదన్నారు. వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కంధకాలను తవ్వించడం ఆపకపోతే వారి భూములను వారికి ఇవ్వకపోతే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

చలి వేంద్రాలు ప్రారంభించిన అధికారులు

నవతెలంగాణ-జైపూర్



ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ప్రయాణ ప్రాంగణాల్లో చలివేంద్రాలు ప్రారంభించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జెడ్పీ సీఈఓ గణపతి, డీఆర్‌డీఓ కిషన్ గురువారం ముదిగుంట, మిట్టపల్లి, నర్వ గ్రామ పంచాయతీల పరిధిలో చలివేంద్రాలను ప్రారంభించిన అధికారులు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పరిధి ప్రయాణ ప్రాంగణాలలో చలివేంద్రాలు ప్రారంభించినట్లు ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు పాల్గొన్నారు.

ఖాళీ జాగా..కనిపిస్తే పాగా..!

- రెచ్చిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాలతో దందా
- ప్లాట్లు కొని మోసపోతున్న సామాన్యులు

నవతెలంగాణ-మంచిర్యాల

ఖాళీ జాగా కనిపిస్తే చాలు రియల్టర్లు కొత్త రకం భూ దందాకు తెర లేపారు. రియల్ ఎస్టేట్ పేరుతో రౌడీ ఇజానికి పాల్పడుతూ పట్టా భూములు, అసైండ్ భూములు, ప్రభుత్వ భూముల్లో పాగా వేస్తున్నారు. చోటామోటా లీడర్‌లు సైతం రియల్టర్ల అవతారమెత్తి ఎక్కడ అధికార బలంతో కబ్జాలకు పాల్పడుతున్నారు. వారు ఇచ్చే ముడుపులకు అలవాటు పడిన అధికారులు మౌనం వహించడంతో జిల్లాలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మొదటి నుంచి భూములకు యజమానులు ఉన్నప్పటికీ వీరికి ఉన్న పలుకుబడితో నకిలీ దస్తావేజులు సృష్టించి, పోర్జరీ సంతకాల తో యజమానికి తెలియకుండా ఆ భూమిని సొంతం చేసుకుంటున్నారు. జిల్లాలో సాగుతున్న ఈ అక్రమ దందాలో అధికార పార్టీ నాయకులే అధికంగాంగా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో రౌడీ బ్యాచ్‌ల సహాయంతో ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ కబ్జా చేసుకోవడం రియల్టర్లకు పరిపాటిగా మారిందని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.



మంచిర్యాలలో లేఅవుట్ వద్ద నిరసన తెలుపుతున్న ప్లాట్ల యజమానులు

మోసపోయిన ప్లాట్ల యజమానులు

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ని గర్మిళ్ల శివారు లో గల సర్వే నంబర్ 290 లో ఉన్న 1.25 (ఎకరం ఇరవై ఐదు) గుంటల భూమిని గత కొన్ని సంవత్సరాల క్రితం వెంచర్ చేసి ప్లాట్‌ల బిజినెస్ చేశారు. మంచిర్యాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు గురువారం ఆ భూమిలో ప్లాట్‌లు కొన్న యాజమానులు రోడ్డెక్కరు, మేము కొనుగోలు చేసిన ప్లాట్‌ల చుట్టూ ముదాం శ్రీనివాస్ అనే వ్యక్తి కంచె వేసి దౌర్జన్యంగా మా ప్లాట్ లను ఆక్రమించుకున్నాడని వెంచర్ దగ్గర నిరసనకు దిగారు. అనంతరం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు . ఇది ఇలా ఉండగా సర్వే నంబర్ 290లో 1.25 గుంటల భూమి ఉందని దానికి సంబంధించిన సరైన ధ్రువ పత్రాలతో హైద్రాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మంచిర్యాలకు వచ్చి సెటిల్మెంట్‌కు దిగాడు. ఖాళి జాగా కనిపించడంతో దాన్ని కబ్జా చేసి అక్రమంగా వారి సొంతం చేసుకున్నారని అనంతరం ఆ భూమిని ప్లాట్‌లుగా మార్చి అమాయకులను చూసి ప్లాట్‌లను అమ్మేసి, అసలు భూమి యజమాని వచ్చే సరికి మాకేం తెలియదు అన్నట్లు చేతులు దులుపుకుంటున్నారు.

పోలీస్‌స్టేషన్, కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు

నస్పూర్ శివారులోని సర్వే నెంబర్ 54/ఆలో ఉన్న 300 గజాల భూమిని మందమర్రి కి చెందిన సింగరేణి ఉద్యోగి 1985 సంవత్సరం లో కొనుగోలు చేశాడు. ఆ భూవి పై ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి ఫోర్జరీ సంతకాలతో తన పేరుపై రిజిస్టర్ చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న భూమి యజమాని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యాపారిని నిలదీయగా ఎం చేసుకుంటావో చేసుకో భూమి వదిలి పెట్టి వెళ్లకపోతే ప్రాణాలతో ఉండవు అని భయపెట్టడంతో అసలు భూ యజమాని కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్‌స్టేషన్, కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు.

కెనాల్ వదిలిపెట్టని రియల్టర్‌లు

లక్షెట్టిపేట మొదెల శివారులోని సర్వే 59లో నాలుగు ఎకరాల్లో పట్టణానికి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ ఏర్పాటు చేశారు. వెంచర్ ఏర్పాటు చేసే క్రమంలో అదే సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ కెనాల్‌ను కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేయడం అప్పట్లో అది చర్చ నీయాంశంగా మారింది. దానికి సంబంధించి అప్పటి లక్షెట్టిపేట్ ఇరిగేషన్ ఏఈ పంటలకు నీరు అందించే ప్రభుత్వ కెనాల్‌ను కబ్జా చేసి వెంచర్ ఏర్పటు చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఏఈ బదిలీపై వెళ్ళాడు. ఇరిగేషన్ అధికారులు చేసిన ఫిర్యాదుపై విచారణ ఎంతవరకు వచ్చింది అనేది ఇంకా స్పష్టత రాకుండానే యథేచ్ఛగా అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌లో ప్లాట్‌ల క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసింది.

ఘనంగా ఛత్రపతి శివాజీ వర్ధంతి



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ 345వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ మతసామరస్యాన్ని పెంపొందించిన చత్రపతి శివాజీ స్ఫూర్తితో అంతరాలు లేని సమాజానికి కృషి చేయాలన్నారు. మతోన్మాదుల చెర నుండి ఈ దేశాన్ని రక్షించుకొని రాజ్యాంగ పరి రక్షణకై ప్రజలంతా ఉద్యమించాలని కోరారు. మహారాష్ట్రలో 16వ శతాబ్దంలో ఉన్న వైదిక, బ్రాహ్మణీయ ఆధిపత్య కులాలు మాత్రమే రాజ్యాన్ని పరిపాలించాలి, శూద్రులు రాజ్యాన్ని పరిపాలించడానికి వీలు లేదు అనే సంస్కృతిని ధిక్కరిస్తూ పిష్వాలకు వ్యతిరేకంగా మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన శూద్ర కులాల, ప్రజల ప్రతినిధి చత్రపతి శివాజీ అని కొనియాడారు. అన్ని మతాలకు అన్ని కులాలకు సమానమైన ప్రాధాన్యం ఇచ్చేవారని గుర్తు చేశారు. అదేవిధంగా శివాజీ తన రాజ్యంలో రైతుల, కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ విధానాలను తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, ప్రజాసంఘాల నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, వెంకటస్వామి సురేష్ పాల్గొన్నారు.

వీసీ ద్వారా సేఫ్టీ రివ్యూ మీటింగ్



నవతెలంగాణ-మందమర్రి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు, జీఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ నిర్వహించారు. బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జీఎం కే రఘు కుమార్ అధ్యక్షతన మందమర్రి ఏరియాలోని అన్నీ డిపార్ట్మెంట్ అధికారులు రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఎలక్ట్రికల్, మెకానికల్, డిపార్ట్మెంట్, గనులకు సంబంధించి తీసుకోవలసిన రక్షణ చర్యలపై చర్చించారు. ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, స్టోర్, వర్క్ షాప్, 132 కేవీ, రామకృష్ణాపూర్, సీహెచ్‌పీ సబ్ స్టేషన్ హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

కార్మికులకు ఆధునిక వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-జైపూర్

ఇందారం-1ఏ గని ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఆధునిక వైద్య సేవలు అందించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి కోరారు. స్థానిక సీఐటీయూ నాయకులతో కలిసి గురువారం రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్కాకుల శ్రవన్, అంగల రాజయ్యలను కలిసి పరమార్శించారు. ధైర్యంగా ఉండాలని త్వరలోనే ఆరోగ్యం కుదుట పడుతుందని మనోధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన అయన కార్మికుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గని ప్రమాదంలో గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, చీఫ్ ఆర్గనైజనర్ వెంగల శ్రీనివాస్, పిట్ కార్యదర్శి అంబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 గనిపై ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ కారుకూరి తిరుపతి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న హెడ్ ఓవర్మెన్‌లు సెగ్గం శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్‌లను గురవారం సన్మానించారు. గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చింతం రవికిరణ్, సీనియర్ నాయకులు చింతం సత్తయ్య, అల్లం స్వామి, దోసల శ్రవణ్, కండె నవీన్, దాసరి శ్రీనివాస్, అవునూరి రవి, కాసం దేవేందర్‌రెడ్డి, గణపతి అంజి, రెక్కల తిరుపతి, మెరుగు శ్రీనివాస్, నెల్క సురేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంపొందిచాలి

- మిట్టపల్లిలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభించిన కలెక్టర్



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-జైపూర్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మిట్టపల్లిలో వాటర్ షెడ్ యాత్రను ప్రారంభించిన ఆయన గ్రామస్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జెడ్పీ ఈసీఓ గణపతి, డీఆర్‌డీఓ కిషన్ స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అధికారులు విద్యార్థులకు పచ్చదనంపై అవగాహణ కల్పించారు. వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో అవసరమని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతులత్య సాధించుకుంటామని తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భూసారం పెంపొందించుకోవడం కోసం వ్యవసాయాన్ని పరిరక్షించుకోవడం కోసం నీటి సంరక్షణ అతి ప్రధానమని తెలిపారు. ఈ మేరకు వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెల్లడం ఎంతో అవసరమని తెలిపారు. మొక్కలు విరివిరిగా నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణగౌడ్, ఎంపీఓ శ్రీపతి బాపురావు పాల్గొన్నారు.

సన్న బియ్యం సద్వినియోగం కావాలి

- మంచిర్యాల కలెక్టర్ దీపక్ కుమార్

నవతెలంగాణ-తాండూర్



సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్

పేదల ఆకలిని తీర్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం సద్వినియోగం కావాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని నెల్కో లైన్‌లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం సరిహద్దులు దాటకుండా రెవెన్యూ అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మండలాలలోని రేషన్ షాపులలో నెలవారి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. బియ్యం నిల్వ గోదాములను రేషన్ షాపులలో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తాను నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు .బెల్లంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ సభ్యులు చిలుముల శంకర్, బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, మాజీ మున్సిపల్ అధ్యక్షురాలు జక్కుల శ్వేత, స్థానిక మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి పున్నం చందు పాల్గొన్నారు.

సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ సూచించారు. అచులాపూర్ గ్రామంలో తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. నిర్ణయించిన తేదీలలో బియ్యం పంపిణీ జరగాలన్నారు. స్టాకు నిల్వలను రిజిస్టర్‌లో రోజువారీగా నమోదు చేయాలని సూచించారు. మిగిలిన దొడ్డు బియ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం పంపిణీలు అక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీధర్ రావు, మాజీ జడ్పీటీసీ బండి పోశం, ఆర్ఐ ఎజాజొద్దీన్, పంచాయతీ కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-నస్పూర్

మే 21వ తేదీన జరిగే ఒక్కరోజు టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్కే-7 గనిలో గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో కూడా ఒక్కరోజు టోకెన్ సమ్మె జరుగుతుందని, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. దేశంలో కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు 44 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చి ఏప్రిల్ నుండి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి ఆదాయం అనుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని దీనివలన దేశ ప్రజలకు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రామచందర్, ఉప్పరి చంద్రశేఖర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శి మారపల్లి సారయ్య పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'



నవతెలంగాణ-జన్నారం

సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్కే అబ్దుల్లా అన్నారు. గురువారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పైడిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో మంచినీరు, రోడ్డు, విద్యుత్ సౌకర్యం లేదన్నారు. గ్రామంలో ఉన్న పేద గిరిజనులకు రేషన్ కార్డులు, పెన్షన్లు రావడం లేదన్నారు. చాలామందికి జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన జాబ్ కార్డులు లేవన్నారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. గ్రామంలో ఉన్న గిరిజనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

నకిలీ విత్తనాలపై అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-తాండూర్

కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సుర్జాపూర్ గ్రామంలో గురువారం నకిలీ పత్తి విత్తనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీసు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డప్పులతో ఊరేగింపు నిర్వహించారు. నకిలీ, బీటి-3 విత్తనాలు వాడితే జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో నకిలీ విత్తనాల దందాను అరికట్టే బాధ్యత ప్రజలందరిపై ఉందని సీఐ కుమారస్వామి తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మిన కొనుగోలు చేసిన పట్టుపడితే కఠిన శిక్షలు అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు. గ్రామాలలో గ్లైపోసెట్ విత్తనాల వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేధించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రైతులు విత్తనాలు నాటే సమయంలో పోలీసు శాఖ వ్యవసాయ శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెపెల్లి ఎస్ఐ గంగారాం, మండల వ్యవసాయ అధికారిని సాయి పాల్గొన్నారు.

సంవిధాన్ యాత్రలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

ఏఐసీసీ పిలుపు మేరకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖల ఆదేశాల మేరకు రెండో రోజు లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని పలు వార్డులలో జై బాపు, జై భీమ్, జై సమావిదాన్ పాదయాత్ర కొనసాగింది. ముఖ్య అతిదిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు గాంధీ చూపిన బాటలో నడుస్తూ భారతదేశాన్ని, మన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని అన్నారు. ఇటీవల బీజేపీ పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మాజీ ఎంపీటీసీ మడిపెల్లి స్వామి, యూత్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్, మాజీ కౌన్సలర్ సురేష్ నాయక్, రాందేని వెంకటేష్ పాల్గొన్నరు.

ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రశీదు ఇవ్వాలి

- వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్



నవతెలంగాణ-జైపూర్

ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు వెనువెంటనే రశీదు ఇవ్వాలని వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ అన్నారు. భీమారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలతో ఎరువులు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఈ-పాస్ ద్వారా ఎరువులను విక్రయించాలని సూచించారు. నిబందనలకు అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

డాక్టరేట్ అందుకున్న ఆదివాసీ అధ్యాపకుడు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న జైనథ్ మండలంలోని బాలాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ బిడ్డ పంద్రే విఠల్ డాక్టరేట్ పొందారు. ఎపెక్స్ ఆఫ్ హెర్బిసైడ్ ఎక్స్ పోజర్ ఆన్ ఎర్త్ వార్మ్ రిప్రొడక్టివ్ అండ్ డెవలప్‌మెంట్ బయాలజీ అనే అంశంపై జంతుశాస్త్రం విభాగాధిపతి డాక్టర్ బన్సిధర్ సింగ్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ పట్టాను ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్లోకల్ విశ్వవిద్యాలయం నుంచి అందుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ శివకృష్ణ, అధ్యాపక బృందం, బంధువులు ఆయనను అభినందించారు.


ఆదిలాబాద్ కలెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజాపాలన, సాంకేతిక, విద్యా తదితర రంగాలలో జాతీయ స్థాయిలో ఇచ్చే స్కోచ్ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షాను సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో అవార్డు పొందిన చిత్ర పటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి గెడం మాధవ్, కోశాధికారి పడకంటి, సూర్యకాంత్, కార్య నిర్వాహక కార్యదర్శి కందుల రవీందర్, సతీష్, సమితి మహిళా సభ్యురాలు శశికళ పాల్గొన్నారు.



అకాల వర్షంతో అన్నదాతల్లో ఆనందం



నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం ఓ మోస్తరుగా అకాల వర్షం కురిసింది. దీంతో యాసంగి పంటలు వేసిన రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. బోరు బావుల్లో నీరు లేక వేసిన పంటలు చేతికి అందే పరిస్థితి లేదని రైతులు అందోళనలో ఉండగా కొంతమేర వర్షం కురియడంతో రైతు కండ్లల్లో ఆనందం కనబడింది. మరికొంత వర్షం కురిస్తే బాగుంటుందని రైతులు అంటున్నారు.

హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని ఆపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని ఆపాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేష్ డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా విద్యార్థులు విద్యార్థి సంఘ నాయకులు నిరసన తెలుపుతున్న క్రమంలో అక్కడికి పోలీస్ యంత్రాంగం చేరుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థులకు రెచ్చగొట్టి మహిళా కానిస్టేబుల్ లేకుండా మహిళ విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఒకవేళ హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని ఆపకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి విద్యార్థులంతా కలిసి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గణేష్, విద్యార్థి సంఘాల నాయకులు సాయి, అశోక్, మారుతి, ప్రీతం పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని శంకరపూర్ గ్రామంలో గురువారం శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింబాజీ మహారాజ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి విగ్రహ ప్రతిష్టాపనను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.5లక్షలతో అక్కడ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు.

వేడుకగా ముగిసిన పంచమి వేడుకలు



నవతెలంగాణ-బేల

మండలంలోని కాప్సి గ్రామంలో గుడిపాడువ పంచమి వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. ఉగాది రోజున ప్రారంభమైన ఈ వేడుకలు ఐదు రోజుల పాటు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. చివరి రోజు గురువారం సంత్ నానాజీ మహారాజ్ పల్లకితో గ్రామంలో శోభా యాత్ర నిర్వహించగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఇందులో పాల్గొన్నారు. భజనలు భక్తి పాటలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పోటెత్తిన భక్త జనంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం కాల దహండి నిర్వహించారు. అనంతరం జక్కుల మధుకర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌత్ మనోహర్, బీఆర్ఎస్ మండల నాయకులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, గ్రామస్తులు జక్కుల మధుకర్, భేదొడ్కర్ సతీష్ పటేల్, జితేందర్, వైద్య విఠల్, భేదొడ్కర్ అవినాష్, దిలీప్, భోయర్ ప్రకాష్, గేడం ఉద్దవ్ పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

- కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి



ఆదిలాబాద్‌టౌన్ : దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహనీయుల స్ఫూర్తి కొనసాగిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై కొమురయ్య చిత్రపటానికి అధికారులు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్లకుర్మల సమస్యలను తెలుసుకున్నారు. గొర్రెల పంపిణీ చేయాలని, కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా గొల్లకుర్మలకు హస్టల్‌లను నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాలతో పాటు రైతుల కోసం కొమురయ్య ఉద్యమించారన్నారు. 19 యేటాలోనే భూస్వాములు, రజకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. రైతులు, బడుగుబలహీన వర్గాలను ఆయన చైతన్య పరిచారని తెలిపారు. కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమైందని గుర్తు చేశారు. గొల్ల కుర్మలు వారి సమస్యలను తెలియజేశారన్నారు. వాటి పరిష్కరం కోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. అదే విధంగా పట్టణంలోని బస్టాండ్ ఎదుట దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు నాయకులు కూడా మంత్రికి విన్నవించాలన్నారు. దొడ్డి కొమురయ్య సేవలను ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్డీఓ వినోద్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, గొల్లకుర్మల సంఘం నాయకులు గోవర్దన్, రాజు యాదవ్ ఉన్నారు.

నిర్మల్ : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంద్భంగా మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక పోషించాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కులను కాపాడటం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పోరాట గాధలు భవిష్యత్తు తరాలు తెలుసుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సీపీఓ జీవరత్నం, పలు కుల సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నిర్మల్ : దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ

- మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూమన్న



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూమన్న

నవతెలంగాణ-కడెం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ చౌకధర దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం విప్లవాత్మక మార్పు అని ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూమన్న అన్నారు. గురువారం మండలంలోని కొండుకూర్ గ్రామంలోని చౌక ధరల దుకాణంలో తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు మార్కెట్ కమిటీ చైర్మెన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డితో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు మంచి పౌష్టికమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తక్కల రాధా సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు రెంకల శ్రీనివాస్ యాదవ్, గోళ్ల లచ్చన్న, ఆకుల శ్రీనివాస్, రేషన్ డీలర్ షేరిపోద్దీన్, పెద్ది మల్లయ్య, ఆకిరెడ్డి నరేష్, గంగరాజం, భూమన్న పాల్గొన్నారు.

తాంసి : తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తాంసి, భీంపూర్ తహసీల్దార్‌లు అన్నారు. గురువారం తాంసి మండల కేంద్రంతో పాటు కప్పర్ల, గిరిగామ గ్రామాలలో తహసీల్దార్ లక్ష్మీ, భీంపూర్ మండలంలోని నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లో తహసీల్దార్ నలందా ప్రియా మండల నాయకులతో కలిసి ప్రభుత్వ నిత్యావసర దుకాణాలలో సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మంచి ఆలోచనతో ప్రతి నిరుపేద కుటుంబాలు కడుపు నిండా తిని ఆరోగ్యంగా ఉండాలని భావించి ఈ సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని తినలేక పోయారు. ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. ఏ గ్రామంలోనైన బియ్యం పంపిణీ కార్యక్రమంలో అవకతవకలు జరిగినట్టు తెలిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వారం రోజుల్లో అన్ని గ్రామలోని పూర్తి స్థాయిలో బియ్యం పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సంతోష్, రామన్న యాదవ్, లస్మన్న, రమేష్, నరేష్, గంగారెడ్డి, వెంకటరెడ్డి, మహేందర్, సదానందం, గజానన్, ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తహసీల్దార్ లక్ష్మీ

కాంగ్రెస్‌లో యువతకు పెద్ద పీట



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను సన్మానిస్తున్న సామ రూపేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్ద పీట వేస్తోందని యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి అమ్ముల మధుకర్ యాదవ్ అన్నారు. గురువారం తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌లో చురుగ్గా పాల్గొనే ప్రతి యువకుడికి అనేక అవకాశాలు ఉంటాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుబంధు, రాజీవ్ యువ వికాసం, సన్నబియ్యం వంటి పథకాలను ప్రజలకు సమగ్రంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాంతన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అర్బత్ ఖాన్, అసెంబ్లీ అధ్యక్షులు నాహిద్, బోథ్ అసెంబ్లీ అధ్యక్షుడు పోతారెడ్డి, ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు సుగత్, రంజిత్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

నవతెలంగాణ-కడెం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నర్సాపూర్, నచ్చన్‌ఎల్లాపూర్, మాసాయిపేట్, సారంగాపూర్, లింగాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు కాంగ్రెస్ జెండాను ఎగరవేసి, ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ రాం భూపాల్, మండల ఇన్‌చార్జ్ తిప్పారపు బాపన్న, ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడిగెల భూమన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేంకల శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు బొడ్డు గంగన్న, ఆకుల బాలవ్వ లచ్చన్న, గ్రామాధ్యక్షులు రాజేష్ నాయక్, సుధాకర్, రాజన్న, రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నక్కవత్తుల నారాయణ, ఊరే జలజ, కాంగ్రెస్ నాయకులు జడ రాజేశ్వర్, ముస్కు రాజు, గొస్కుల మల్లేష్, పడాల లింగన్న, రమేష్, రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, గంగాధర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదివాసీ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలోని జిల్లా ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో సభ అధ్యక్షులుగా పెందోర్ దాదిరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ హాజరయ్యారు. ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నూతన గౌరవ జిల్లా అధ్యక్షుడు మర్సకోల అశోక్, జిల్లా అధ్యక్షుడుగా పెందోర్ సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, ప్రధాన కార్యదర్శిగా సలాం వరుణ్, జిల్లా ఉపాధ్యక్షుడుగా మెస్రం మారుతీ, చాహకటి మహేష్, కోశాధికారిగా పెందోర్ మహేందర్, ప్రచార కార్యదర్శిగా రజినీకాంత్, సలహాదారుడిగా పెందోర్ దీపక్‌ను ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా విధానం విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. నిస్వార్థంగా నిజాయితీగా పని చేసి సమాజంలో పేరు సంపాదించాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే, ఆదివాసుల సామాజిక సమస్యల పరిష్కార కోసం కూడా పోరాడాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అర్జున్, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పరాణి, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.